# స్నేహవారధి

చిర్రావూరి అనసూయాదేవి

"అమ్మా! అమ్మా!"

రాధ గొంతు విని, ప్రహారీ గోడ దగ్గర పక్కింటి బామ్మగారితో తీరిగ్గా కబుర్లు చెపుతున్న వర్ధనమ్మ లోపలికొచ్చింది.

"అమ్మా! ఇదిగో పాలకోవా తెచ్చేశాను. కాసిని పకోడీలు మాత్రం నువ్వు చేసెయ్. నేను ఉల్లిపాయలు తరిగిస్తాను" ఉల్లిపాయల బుట్ట,



కత్తిపీట ముందేసుకు కూచున్న కూతుర్ని చూసి బుగ్గలు నొక్కుకుంది వర్ధనమ్మ.

ఆమెకి కూతురు వైఖరి ఆశ్చర్యాన్ని, ఏదో తెలియని భయాన్నీ కలిగిస్తోంది. ఒక్క క్షణం తన పెళ్లిచూపుల రోజు జ్ఞాపకానికొచ్చింది. 'పెళ్ళి వాళ్ళొచ్చే వేళైంది త్వరగా తెమలండర్రా' అని తండ్రి తల్లిని తొందరపెడుతోంటే, తల్లి ముత్తైదువులకి పన్లు పురమాయిస్తోంటే తన స్నేహితురాండ్రంతా కలిసి సిగ్గులమొగ్గై ముడుచుకుపోతున్న తనని పట్టుకుని అలంకరణ మొదలుబెట్టారు. ఒక వంక సంతోషం, మరోవంక సంకోచం, దించిన తల ఎత్తకుండా పెళ్ళిచూపులు ముగించేసింది. పెళ్ళి నాటిదాకా భర్త ఎలా వుంటాడో అందరూ చెప్పటం విన్నదే గాని, చూసి ఎరుగదు.

కానీ తన కూతురు? కన్నతండ్రిని ఒక్క మాట గూడా అడగకుండా కట్నం తీసుకోని పెళ్ళి కొడుకు కావాలంటూ పేపర్లో ప్రకటన లిచ్చేసి, తానే పెళ్ళి కొడుకుని వెతుక్కుని, ఆయన ఊళ్ళో లేని సమయంలో పెళ్ళిచూపులు ఏర్పాటు చేసుకుని పైగా తనని త్వరగా తెమలమని పన్లు పురమాయిస్తోంది. కలి ముదరడం అంటే ఇదే గాబోలు. కాబోయే పెళ్ళికూతురికి కాస్తంత సిగ్గూ బిడియం వుండొద్దూ...రాబోయే పెళ్ళికొడుక్కి కాఫీ ఫలహారాలు గూడా స్వయంగా తయారు చేయటం మొదలుబెట్టింది. ఏనాడైనా ఇది వంటింటివైపు తొంగి చూసి ఎరుగునా?

"ఏమిటమ్మా! ఇంకా అట్లాగే నుంచున్నావ్? త్వరగా కానీ" తరిగిన ఉల్లిపాయల పళ్ళెం చేతికిచ్చి తరుముతోంటే చేసేదిలేక వంటింట్లోకి అడుగుబెట్టింది వర్ధనమ్మ.

చెప్పినట్టే సరిగ్గా మూడుగంటలకల్లా తెల్ల బెంజ్ కారు వాళ్ళింటి ముందు ఆగింది. "అమ్మా! వాళ్లొచ్చేశారు" అని చెప్పి వరండాలోకి వెళ్ళి, గేటు దగ్గిరే తచ్చాడుతున్న వాళ్ళని "హలో.... లోపలికి రండి" అని ఆహ్వానించింది.

"శ్రీనివాసరావుగారిల్లు...."

"ఇదే....ఆయన మా నాన్నగారే. కూర్చోండి" అని కుర్చీ చూపించి, "అమ్మా" అంటూ లోపలికి పరిగెత్తింది.

"ఏమిటమ్మా నువ్వు. ఆ పచ్చరంగు పట్టు చీరె కట్టుకోమన్నా గదా! ఇంకా ఏమి చేస్తున్నావ్? త్వరగా కానీ" విసుక్కుంటూ వెళ్ళి అద్దంలో మరోసారి చూసుకుని అలంకరణని సవరించుకుంది రాధ.

జరుగుతున్నదంతా ఏదో కలలాగా వున్నది వర్ధనమ్మకు. 'మామూలు తాలూకాఫీస్ హెడ్ గుమాస్తా కూతుర్ని చూసేందుకు అమెరికాలో వేలకు వేలు సంపాదిస్తున్న ఇంజనీరు పెళ్ళికొడుకు కాణీ కట్నం ఆశించకుండా చేసుకోవటానికి సిద్ధ

పడటమేమిటి? ఇందులో ఏమీ తిరకాసు లేదు గదా!' ఆలోచిస్తూనే రెండు ప్లేట్లలో ఫలహారం తెచ్చిపెట్టింది వర్ధనమ్మ.

"మా అమ్మ." పరిచయం చేసింది రాధ.

"నమస్కారమండీ. నా పేరు రాఘవ. గుంటూరులో డాక్టరుగా వుంటున్నాను. వీడు మా బావమరిది మురళి. అమెరికా నుంచి పెళ్ళి కోసం వచ్చాడు."

వచ్చిన ఇద్దర్లో పెళ్ళికొడుకెవరో తేలిపోగానే ఒకసారి తలెత్తి చూసింది రాధ. తన ముఖంలోకే తదేకంగా చూస్తున్న మురళి చూపులు మెరుపులా తాకేసరికి సిగ్గుపడి మళ్ళీ తల దించేసుకుంది. 'అమ్మయ్య. అతనికి తను నచ్చినట్టే వుంది. కట్నాల ప్రసక్తి లేదు గాబట్టి ఈ పెళ్ళికి ఇక ఏ ఆటంకమూ వుండదు. ఓ... ఎక్కడి బెజవాడ? ఎక్కడి అమెరికా!' అప్పుడే విమానంలో ఎగిరిపోతున్నంత సంబరపడిపోయింది.

"ఇక వస్తామండీ" అంటూ లేచిన వాళ్ళని చూసి నిర్ఘాంతపోయింది.

'తనతో ఒక్కమాట కూడా మాట్లాడలేదు.... అప్పుడే లేచారేమిటి? తను వాళ్ళకి నచ్చలేదా? విమానంలో ఎగురుతున్నదల్లా దభేల్న కింద బడ్డట్టైంది. ఔను మరి.... తనూ, తన ఈ చిన్న పెంకుటిల్లూ, పాత కుర్చీలు, చాదస్తపు తల్లీ, ఒళ్ళంతా కళ్ళు చేసుకుని వాళ్ళనే చూస్తున్న ఇరుగూ పొరుగూ, కారు చుట్టూ చేరిన అల్లరి పిల్లలూ.... ఛ.... తనదీ ఒక బతుకేనా?' కళ్ళ నీళ్ళు గిర్రున తిరిగాయ్ రాధకి. కారు కదిలిన చప్పుడూ, దభాల్న తలుపు మూసుకున్న చప్పుడూ ఒకేసారి వినిపించేసరికి ఉలిక్కిపడింది రాధ.

"ఇదేమి చోద్యమే తల్లీ! వీళ్ళు మరీనూ.... ఎంత విదేశాల్లో వుంటే మాత్రం సాంప్రదాయానికి విరుద్ధంగా నడుస్తామంటే ఎలా కుదురుతుంది?" సణుక్కుంటూ ప్లేటు తీస్తున్న తల్లిని—

"ఏమిటమ్మా! వాళ్ళేమన్నారు?" ఆతృతతో అడిగింది రాధ.


"నీతో ఏదో విడిగా మాట్లాడాలిట. నీకిష్టమైతే సాయంత్రం ఆరుగంటలకి వచ్చి నిన్ను తీసుకు వెళతారుట. ఆ మాట్లాడేదేమిటో ఇక్కడే అఘోరించి ఉండవచ్చుగా."

"సరేనమ్మా. నువ్వేమన్నావు?"

"నా మాట వినేదాకా ఎక్కడాగారు... ఐనా మీ నాన్నగారు వూళ్ళో లేనప్పుడు ఈ పెళ్ళి చూపులు పెట్టుకోవటమే నాకు నచ్చలేదసలు. ఇక ముక్కూ ముఖం తెలియని వాళ్ళ వెంబడి నిన్ను బైటికి గూడా పంపించానంటే ఇంకేమి అక్కర్లేదు. మీ నాన్నగారికి నే సమాధానం చెప్పలేను తల్లీ."

"ఏమ్మా! పెళ్ళి చేసుకోబోయే ముందు మనసు విప్పి మాట్లాడుకుని ఒకర్నొకరు అర్థం చేసుకోవాలనుకోవటంలో తప్పేముంది?"

"అబ్బే.... ఎందులోనూ తప్పులేదమ్మా. నిన్ను చదివించాం చూడు అదే మేము చేసిన తప్పు. పెద్దవాళ్ళం... మమ్మల్ని ఒక్క మాటైనా సంప్రతించకుండా నీ దోవన నువ్వు పేపర్లో ప్రకటనలిచ్చుకొని, పెళ్ళికొడుకుని పిలిపించుకున్నది చాలక వాడితో ఊరేగింపు కూడా ముందుగానే చేస్తానంటానికి సిగ్గుండక్కర్లా? నువ్వు చదువుకున్న చదువిదేనా? మీ నాన్నగారికి తెలిస్తే నన్ను బతకనిస్తారా? ఒక్కగా నొక్క కూతురివి. నీకు తగిన సంబంధం తెచ్చి పెళ్ళిగూడా చేయలేని అసమర్థులనుకున్నావా తల్లీ! ఈ విషయం వింటే ఆయన మనస్సెంత బాధపడుతుందో కాస్తంతైనా ఆలోచిస్తే ఇలా చేస్తావా?" చీరె కొంగుతో కళ్ళు తుడుచుకుంటున్న తల్లికి ఎలా సర్ది చెప్పాలో తెలీక క్షణం ఆలోచించింది రాధ.



అరటికాయ వంటి కూరలు తరిగినప్పుడు చేతి వేళ్ళకు కర్రులు అవడం సహజం. ఈ మరకలు పోవాలంటే సబ్బుతో తెగ రుద్దుకో నవసరం లేదు. ఉపయోగించిన నిమ్మకాయ చెక్కని వేళ్ళ మీద రుద్దితే మరకలు వాటంతట అవే పోతాయి.

"నాన్న బాధపడేంత తప్పుపని నేనేమి చేశానమ్మా! ఆయనకి బరువు తగ్గించాలను కోవడం తప్పా! అయినా అసలు వాళ్ళకి నేను నచ్చాలిగదా ముందు. తర్వాత మనకు వాళ్ళు నచ్చాలి. అన్నీ సరిపోతే నాన్నగారు మాత్రం ఎందుకు కాదంటారు? అన్ని వివరాలూ తెలుసుకుని. మనకి నచ్చకపోతే వాళ్ళముఖానే చెప్పి పంపెయొచ్చు.',

మాట ముగించేలోపలే అందుకుని "ఆ ఆ... అంతపనీ చేస్తావు అంతపెద్ద సంబంధానికి అర్రులు చాచటమే మన తప్పు. మన తాహతుకు మించి వాళ్ళేదైనా ఆశిస్తే వాళ్ళని నచ్చలేదని తరిమేస్తావ్ నీదేం పోయింది? ఇరుగూ పొరుగూ, 'అమెరికా నుంచి గొప్ప సంబంధం వచ్చిందే.... రాధ నచ్చలేదా? కట్నం నచ్చలేదా?' అని నన్నేగా దెప్పి పొడిచేది?"

"అమ్మా! లోకులకోసం మన జీవితాలను నాశనం చేసుకోవాలా? రేపు నీ కూతురు అమెరికాలో కాపరం చేస్తోంటే నీకు మాత్రం గొప్ప కాదూ?" రాధ మాటలకు కాస్తంత మెత్తబడింది వర్ధనమ్మ. అదే అదననుకుని 'ఊఁ' అనిపించుకుంది ఈ నాటి యువతి రాధ.

❋

ఆరు గంటలకల్లా వాకిటి ముందు సిద్ధంగా వున్న కారుని చూసి "అమ్మా వెళ్ళొస్తా. త్వరగా వచ్చేస్తాలే." అంటూ వెళ్ళి ముందుసీట్లో మురళి ప్రక్కనే కూర్చుని వెళుతున్న రాధని చుట్టు ప్రక్కల వాళ్ళందరూ వింతగా చూస్తుండటం గమనించి కుంచించుకు పోయింది వర్ధనమ్మ.

రాధకి గూడా అతనితో వంటరిగా వెళ్ళటం అంత ఇష్టం లేదు. కానీ ఎలాగైనా తండ్రికి కష్టం లేకుండా తన పెళ్ళి కుదిరితే చాలన్న పట్టుదలే ఆమెని ముందుకు నడిపింది. ఎలాగో అతనికి తను నచ్చాలి. అదే ఆమె ధ్యేయం.

అదీకాక అతడు విదేశాలలో ఎంతో సంస్కృతి చూసి వచ్చాడు తను అనాగరికంగా ప్రవర్తిస్తే ఎలా?

"రాధా!" ఆప్యాయంగా పిలిచాడు మురళి.

"ఎక్కడికి వెళదామంటావ్?" అడిగాడు.

దుర్గ గుడికి రోడ్డు వేసిన తర్వాత కారులో వెళ్ళాలని ఎంతో కోరికగా వుండేది రాధకి. కానీ గుడికి వెళ్ళటం అతనికిష్టమే లేదో అనుకుని "మీ ఇష్టం" అన్నది ముక్తసరిగా.

"సరే ముందుగా కాఫీ తాగి ఆ తర్వాత ఆలోచిద్దాం" అంటూ మనోరమ లోకి దారి తీశాడు.

సర్వర్ వచ్చి మంచి నీళ్ళు పెట్టగానే 'ఏం కావాలో చెప్పు' అంటూ మెనూ కార్డు రాధకిచ్చాడు మురళి. అందులోని ఎన్నో రకాలు రాధ చూసి కూడా ఎరుగదు. కానీ అన్నింటికంటే ధర ఎక్కువగా వున్న వాటిని ఆర్డరు చేసింది గొప్పకోసం. ఆమె అనుకున్న నాగరికతలో ఇది మొదటి మెట్టు. టేబిల్‌నిండా పరచబడ్డ ప్లేట్లని చూసి

మొదట ఆశ్చర్యపోయింది. ఎంత ఎక్కువగా తిన్నప్పటికీ సగానికి సగం వదిలేయక తప్పలేదు.

బయటికి వస్తూ మురళి 'టిఫెన్ సరిగ్గా తిన్నట్టు లేదు. అంతా అలాగే మిగిల్చేశావు!' అని అడిగే సరికి గతుక్కుమంది రాధ. అబ్బే చాలు అన్నది వినిపించీ వినిపించకుండా "మరయితే అన్ని రకాలు తెప్పించి ఎందుకు వేస్టు చేశావ్?" అని అడుగుతాడేమోనని భయపడిపోయిందిగానీ అదేమీ అతను పట్టించుకోకుండా కారు డ్రైవ్ చేయటంలో మునిగిపోయేసరికి కాస్త ఊపిరి పీల్చుకున్నది.

"రాధా! నిన్నెందుకిలా వంటరిగా తీసుకొచ్చానో తెలుసా? నా జీవిత భాగస్వామిని ఎన్నుకునేటప్పుడు ఆమె నాకనుగుణంగా వుండగలదా లేదా అని తెలుసుకోవాలిగదా! అందుకే."

"నేనా మాత్రం అర్థం చేసుకోగలను."

"గుడ్ అదే నాకు కావలసింది. ఎందుకంటే నేను బుద్ధి తెలిసిన దగ్గిరనుంచీ విదేశాల్లో పెరిగిన వాణ్ణి. నా అలవాట్లన్నీ రకరకాలుగా మారిపోయాయి. నాకు తాగుడు అలవాటు బాగా ఉంది." చెప్పటం ఆపి ఆమె ముఖంలోకి చూశాడు.

ఇతను తాగుబోతా! అమ్మో తనకు సిగరెట్టు వాసనే సరిపడదే! కానీ విదేశాల్లో ఇదంతా సర్వసాధారణమైన విషయం. దాన్ని తనెలా నిరాకరించ గలదు? అయినా అంత సంపాదించేవాళ్ళు తను చెబితే వింటారా? పెళ్ళంటూ అయి కాపరానికి వెళ్ళి ఒకళ్ళనొకళ్ళు అర్థం చేసుకున్న తర్వాత మెల్లగా చెప్పి మార్చుకోవచ్చేమోగానీ ఇప్పుడెలా అభ్యంతరం చెప్పటం?

తనకే అభ్యంతరం లేదన్నది.

"నువ్వు కూడా పుచ్చుకోవాల్సొస్తే."

"పతి అడుగు జాడలలో నడవమన్నారు పెద్దలు. తప్పదుగదా" తనేనా ఈ మాటలు అన్నది అనుకొంది రాధ.

"అలాగే పార్టీలలో అక్కడా నేను లేడీస్‌తో కలిసి డాన్సు కూడా చేయాల్సొస్తుంది. మన ఇండియాలో పెరిగిన నీకు అవన్నీ బాధ కల్గించవచ్చు. ఇక్కడ ఆడవాళ్ళతో మగవాళ్ళు మాట్లాడితేనే తప్పుగా భావిస్తారుగదా!"

"అబ్బే....అదంతా ఆ కాలం" అతని మాటల కడ్డుబడింది రాధ.

"ఇక్కడా ఎంతో మార్పొచ్చింది. దేశ కాల పరిస్థితుల కనుగుణంగా మారాలిగానీ.... ఎక్కడ కక్కడ నేను సర్దుకుపోగలను ఆమాత్రం సోషల్ లైఫ్ లేకపోతే ఇంకెందుకు."

"మరి నువ్వు కూడా నా స్నేహితులతో చెయ్యి కలపాల్సొస్తే?" సందేహంగా అడిగాడు మురళి.

"చెప్పానుగా సమయానికి తగ్గట్టు నే సర్దుకుపోగలనని"

"వెరీగుడ్....మరి ఈ పొడవైన జడ కత్తిరించి బాబ్ చేయించుకోమంటే" ఆమె కళ్ళలోకే చూస్తూ అడిగాడు.

"నిజం చెప్పాలంటే బాబ్ నాకెంతో ఇష్టం."

బంధుమిత్ర సపరివారంగా....

జగన్నాథం పెళ్ళి పనుల హడావిడిలో ఉన్నాడు. ఇంతలో బయట కలకలం.... 'ఏరా నారాయణా....వీళ్ళంతా ఎవర్రా?" అనడిగాడు జగన్నాథం.

"వాళ్ళంతా మనవాళ్ళేరా....నువ్వు శుభలేఖలో ' బంధుమిత్ర సపరివారసమేతంగా అని రాశావుగా....వీళ్ళంతా మా ఇరుగు పొరుగూ - తెల్సినవాళ్ళు."

జగన్నాథం తెల్లబోయి చూసే లోపల మరో కలకలం....

మరో బంధువు సకుటుంబ సపరివార బంధుమిత్ర సమేతంగా ఓ పాతికమందితో రావడం చూసిన జగన్నాథానికి గుండె గుభేలుమంది. తమ ఊళ్ళో తెలిసినవాళ్ళందరికీ ఆ కార్డులే పంచాడాయె అంటే....అంతే ఆ తర్వాత జగన్నాథానికి స్పృహ తప్పినంత పనయింది!

—బి. లక్ష్మీసారధి, తెనాలి

వచ్చి అబద్ధం. తన స్నేహితులందర్లోకీ తనకొక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించిపెట్టిన ఒత్తైన పొడవాటి జడంటే తనకెంతో ప్రాణం. అందుకని ఈ చిన్న విషయంలో అతని ఇష్టాన్ని కాదని మంచి అవకాశాన్ని పాడుచేసుకోదలుచుకోలేదు రాధ. అందుకే ఆ చిన్న అబద్ధం. తనన్నిటినీ ఓర్చుకోగలదు. అందుకే ప్రతి విషయంలోనూ అతని కనుగుణంగానే సమాధానం చెప్పటం మొదలుబెట్టింది.

భర్తని పేరు పెట్టి పిలవడానికీ పిల్లలు పుడితే హాస్టల్లో ఉంచడానికీ తన మనస్సాక్షికి విరుద్ధంగా ఒప్పుకున్నది. అతన్ని ఎలాగో మెప్పించి పెళ్ళి చేసుకుని అమెరికా వెళ్ళిపోతే. ఆలోచనల మధ్య ఇల్లు జేరటంకూడా గమనించలేదు రాధ. "గుడ్ నైట్ రాధా! నా అభిప్రాయం త్వరలోనే తెలియజేస్తాను" అని అతను కారు తలుపు తెరిచేసరికి తెప్పరిల్లిన రాధ అతనికి గుడ్‌నైట్ చెప్పి కారు దిగింది.

❋

రోజులు గడుస్తున్న కొద్దీ రాధలో ఆతృత ఎక్కువవుతుంది. తండ్రి నిర్లిప్తత ఆమెకు అర్థం కావడం లేదు. తల్లి-'చుట్టుపక్కల వాళ్ళు కూడా చూశారు. ఇది వాడిలో వెళుతూంటే రామ రామ' అని ఒకటే సణుగుడు. ఆ చికాకుల మధ్య మురళి జాబు రానే వచ్చింది.

రాధగారికి....

మిమ్మల్ని చూడగానే నాకెంతో నచ్చారు. కానీ రాధగారూ! మీతో గడిపిన ఆ కాసేపట్లో మీ మనసు అర్థమైపోయింది. ఆధునిక నాగరికత పైన, విదేశాలపైనా మీకున్న మక్కువ తేట తెల్లమైంది. అలాంటి వారిని పెళ్ళి చేసుకోదలిస్తే నాకక్కడే కోకొల్లలుగా లభిస్తారు. అయినా విదేశాలలో నివశిస్తున్న వారందరూ విచ్చలవిడితనంగా ఉంటారనీ, నవనాగరికత పేరిట హద్దులు మీరి ప్రవర్తిస్తారనీ అనుకోవడం పొరపాటు. నిజానికి అక్కడ నివశిస్తున్న మనవారికే సంస్కృతీ సంప్రదాయాలపట్ల మక్కువ ఎక్కువ అని నాకనిపిస్తోంది. అందుకే నాకు కావలసింది అసలైన తెలుగు పిల్ల. ఏ దేశంలో వున్నప్పటికీ మన సాంప్రదాయాలని విడిచిపెట్టని హైందవ వనిత. నా బిడ్డను తన పూర్తి ప్రేమను పోసి పెంచి, పరిపూర్ణ మానవునిగా తీర్చి దిద్దగల్గిన స్త్రీ.

అందుకే....

ఉలిక్కిపడి ఉత్తరం చదవడం ఆపింది రాధ. "అందుకే .... అందుకే తను నచ్చలేదా?" మనసులో ఏమూలో ఏదో తెలియని బాధ. ఉత్తరం చదవడం ప్రారంభించింది.

"అందుకే మీ గురించి మీ నాన్నగారి ద్వారా విన్నప్పుడు నా అభిరుచులకు తగిన యువతి లభించిందని ఆనందించాను. తల్లిదండ్రులకు శ్రమ కలిగించకుండా మీ జీవిత భాగస్వామిని మీరే ఎంచుకోదలచుకున్న మీ వ్యక్తిత్వం నాకు మరింత నచ్చింది. అందుకే మీ నాన్నగారు చెప్పగా 'వరుడు కావాలి' అన్న మీ ప్రకటనకి అప్లై చేశాను."

## తీరిక వేళల్లో

### బట్టలసోపు తయారి

కావలసిన వస్తువులు : 1 కిలో పామ్ ఆయిల్, ¼ కిలో కాస్టిక్ సోడా, ¼ కిలో మైదాపిండి, 100 గ్రాముల వాషింగ్ సోడా, 3 నిమ్మకాయలు, 1 టేబిల్‌స్పూన్ నీలం పొడి, 1¼ లీటర్ల నీళ్ళు, ఒక ప్లాస్టిక్ బకెట్, కలపడానికి ఒక్క పొడుగాటి కర్ర; పాత డబ్బా ఒకటి, ఒక అల్యూమినియం పళ్ళెం.

కావలసిన వస్తువులన్నీ సిద్ధం చేసుకున్నాక, సోపు మధ్యాహ్నం చేయాలనుకుంటే ప్రొద్దున లేదా 4 గంటలు ముందుగా డబ్బాలో కాస్టిక్ సోడా వేసి అరలీటరు నీళ్ళను పోసి కర్రతో బాగా కలపాలి. ఇలా అప్పుడప్పుడు బాగా కలిపి మూసి ఉంచేయాలి. మధ్యాహ్నం ప్లాస్టిక్ బకెట్‌లో మైదా, వాషింగ్ సోడా, నీలంపొడి వేసి అందులో కిలో పామ్ ఆయిల్‌ను పోసి కర్రతో బాగా కలపాలి. అంటే మైదా గడ్డకట్టకుండా ఉండలుగా ఉండిపోకుండా కలపాలన్నమాట. తర్వాత యీ మిశ్రమంలో మిగిలిన నీళ్ళను నిమ్మకాయల రసాన్ని పోసి మరోమారు కలపాలి.

ఇందులో ముందుగా నానపెట్టి ఉంచుకున్న కాస్టిక్‌సోడా మిశ్రమాన్ని ఒక చేతితో పోస్తూ, మరో చేత్తో, కర్రతో ఒకేవైపుగా అంటే కుడిచేతి వైపుగా గాని, లేదా ఎడమచేతి వైపుగా గాని కలపాలి. ఇలా చెయ్యడం చాలా ముఖ్యం. అప్పుడే ఈ మిశ్రమం కాస్త గట్టిపడుతూ వస్తుంది. అలాగే మరో 15 లేక 20 నిమిషాలు కలపాలి. అప్పుడు అది యిడ్లీపిండి లాగా కాస్త గట్టిగా ఉంటుందన్న మాట

ఈలోగా అల్యూమినియం పళ్ళెం తీసుకుని. దాని లోపలి భాగానికి నూనె పూసి ఉంచుకోవాలి. సోపుపిండిని ఆ పళ్ళెం మీద పోసి పై భాగాన్ని సమంగా కర్రతో సర్ది ఒక మూలలో ఉంచేయాలి. పైన ఒక పేపరు మూసిపెడితే దుమ్ము పడకుండా ఉంటుంది.

మరుసటి రోజు తీరికగా ఉన్నప్పుడు ఒక చాకుతో నాలుగు వైపులా కాస్త వదులుచేసి పైన మూసి ఉంచిన పేపర్‌లోకి బోర్లించాలి. పెద్ద కేకు లాంటి నీలపుసోపు తయారై ఉంటుంది। దాన్ని మనకు కావలసిన సైజుల్లో ముక్కలుగా కోసుకోవాలి. 20 లేదా 25 పెద్ద సైజు ముక్కలు వస్తాయి. అందులో కొన్ని ముక్కలను విడిగా తీసుకుని కొబ్బరికోరులాగా తురిమి పెట్టుకుని రోజూ చారెడు పొడిని వేడినీళ్ళలో కలిపి బట్టలను నానబెట్టడానికి ఉపయోగించవచ్చు. మిగిలిన ముక్కలను పై పూతకు ఉపయోగిస్తూ చక్కగా వాడుకోవచ్చును. ఈ సోపుపౌడర్ వాష్ చేసి నేల, పాత్రలు కడగడానికి ఇల్లు అలికే నీళ్ళల్లో కలపటానికి ఇలా రకరకాలుగా ఉపయోగపడుతుంది,

సోపు ధర చాలా పెరిగిన యీ రోజుల్లో యీ సోపు తయారు చేసుకోవడానికి అరగంట శ్రమ పదిహేను రూపాయల ఖర్చు చాలు। 4 లేక 5 మంది ఉన్న కుటుంబానికి ఒక నెలకు సరిపోతుంది.

పామ్‌ఆయిల్, మైదా సులభంగానే దొరుకుతాయి. పోతే కాస్టిక్‌సోడా, వాషింగ్‌సోడా కెమికల్స్ అమ్మే షాపుల్లో దొరుకుతుంది. ధర తక్కువే. కొలతలు, పద్ధతి జాగ్రత్తగా ఆచరిస్తే సోపు చక్కగా తయారవుతుంది.

—ఓ. సావిత్రిరావు

'తన తండ్రి అతడికి తెలుసునా...మరి తండ్రి తనతో ఎందుకీ మాట చెప్పలేదు. పెళ్లి చూపులకి ఉండకుండా ఊరికి అర్జంటు పనంటూ వెళ్ళిపోవడమేమిటి? అసలతనెలా తెలుసు?'

"మీ నాన్నగారు నాకెలా తెలుసా అని ఆశ్చర్యపోతున్నారు కదూ. మా నాన్నగారు మీ నాన్నగారికి ప్రాణ స్నేహితులట. అమెరికా నుంచి వస్తున్నప్పుడు నాన్నగారు ఆయన పేరు చెప్పి కలుసుకోమన్నారు. మా కుటుంబం అమెరికాలో స్థిరపడడంతోనూ కుటుంబ వ్యవహారాలతోనూ సతమతమవుతూ ఇద్దరి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా సంవత్సరానికో మాటు అన్నట్టున్నా, ఎప్పటికైనా మన రెండు కుటుంబాలూ ఒకటి కావడం వారి అభిలాష అని మా నాన్నగారు చెప్పారు. మీ నాన్నగారికి ఉత్తరం కూడా రాసిచ్చారు. ఆయన్ని వారి ఆఫీసులో కలుసుకున్నాను. పెళ్ళి చేసుకుందామని ఇండియా వచ్చిన నాకు మీ నాన్నగారు మీ గురించి చెప్పారు. మీ అంతట మీరే పెళ్ళి చేసుకుందామనుకున్నారు కాబట్టి ఆయన కాస్త పక్కకి తప్పుకున్నారు. మిమ్మల్ని కలుసుకున్నాను మీరు...."

'అబ్బ....తనకి తెలియకుండా—తండ్రి ఇంత కథ నడిపారన్న మాట. మీరు....మీరు నాకు నచ్చారంటారా....' అంతలో ఏదో ఆశ.

"మీరు ఎట్బాట్టుగా ప్రవర్తించబోయారు. నే నాశించిన తెలుగు వనిత లక్షణాలు మీలో నాకు మచ్చుకైనా కనిపించలేదు. నేను మీ గురించి విన్నదానికి భిన్నంగా మీ ప్రవర్తన ఉండేసరికి కొంత నిరాశ చెందాను...."

'ఛ....తనెంత పొరపాటు చేసింది. అతడిని ఆకట్టుకునేందుకే కలిసి తాగగలనంది... క్లబ్బులకు రాగలనంది....మగవారితో భుజాలు రాసుకుని ప్రవర్తించగలనంది....కానీ అవన్నీ తను చెయ్యగలదా. కేవలం మెహర్బానీకన్న పదాలు ఎంత చేటు తెచ్చిపెట్టాయి. తండ్రికి తెలిస్తే ఏమనుకుంటాడు. అసలే మండిపడుతున్న తల్లి తనని బరి తెగించిదనుకోదూ ఛ కేవలం తనంతట తాను వరుడిని వెతుక్కోవాలనే తపనలో విదేశీ వరుడనే వ్యామోహంలో తన అంతరాత్మకి విరుద్ధంగా ప్రవర్తించి తన్నింతకి దిగజారిపోయింది. నిజంగా తన మనస్తత్వం అటువంటిదా? రాధ కళ్ళల్లో వెచ్చటి కన్నీరు.

"కానీ మీ మనస్తత్వానికి భిన్నంగా మీరు ప్రవర్తిస్తున్నారని గ్రహించాను. నేను వేసిన ఒక్కొక్క ప్రశ్నకు సమాధానం చెబుతున్నప్పుడు మిమ్మల్ని నిశితంగా గమనించాను. మనస్తత్వ శాస్త్రంలో డాక్టరేటు పొందిన వాడిని. పైగా మీ నాన్నగారు మీ గురించి పూర్తిగా చెప్పారాయె. వీటన్నిటినీ మించి ఎలాగైనా నన్ను వివాహం చేసుకోవాలనే మీ తపన నాకు నచ్చింది. ఒక మగవాడికి అంతకన్న ఏం కావాలి?

రాధా....మీరు నాకు నచ్చారు. ఎటువంటి భేషజం లేని రాధగానే మిమ్మల్ని చూడాలని కోరుతూ అర్ధాంగిగా స్వీకరిస్తానని మాట ఇస్తున్నాను.

పెళ్ళి పీటలమీద కలుసుకుందాం.

—మీ మురళి.

ఉత్తరం చదవడం పూర్తి చేసిన రాధ మనసు ఆనందంతో పరవళ్ళు తొక్కింది.

గుమ్మంలో నిల్చుని తనవైపే చిరునవ్వుతో చూస్తున్న తండ్రిని, 'అబ్బ ఎంతనాటకం ఆడారు' అన్నట్టుగా భర్తవైపు చూస్తున్న తల్లిని చూసి సిగ్గుతో ఉత్తరం చాటున ముఖం దాచుకుంది రాధ.